జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజలకోసం
కరీంనగర్
జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి
శనివారం 3-1-2026


సిరిసిల్ల, జనవరి 2 :
ఖరీఫ్ సీజన్ ధాన్యం కొనుగోలు చివరి దశకు చేరుకున్నాయి. పౌరసరఫరాల శాఖ లక్ష్యానికి చేరువైంది. రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా 239 కేంద్రాలను ప్రారంభించగా, 237 కేంద్రాల్లో కొనుగోళ్లు ముగిసిపోవడంతో కేంద్రాలను మూసివేశారు. జిల్లాలో రెండు కేంద్రాలు మానాల, బడితండాలో కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. వానాకాలం సీజన్లో 1.84 లక్షల ఎకరాల్లో వరిసాగు చేశారు. దీని ద్వారా 4.54 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా వేశారు. ఇందులో ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా 2.70 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు లక్ష్యంగా పెట్టుకుంది. కొనుగోలు లక్ష్యం చేరువగా ఇప్పటివరకు 2.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారు. ధాన్యం విక్రయించిన 47349 మంది రైతుల ఖాతాల్లో రూ 632.68 కోట్లు ధాన్యం డబ్బులు జమ చేశారు. జిల్లాలో వానాకాలానికి సంబంధించిన ధాన్యం దిగుబడి అంచనా 4.54 లక్షల మెట్రిక్ టన్నులు వస్తుందని వేశారు. ఇందులో పౌరసరఫరాల శాఖ 2.70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా పెట్టుకుంది. ఇప్పటివరకు 47,603 మంది రైతుల నుంచి 2,68,056 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు.



# చివరి దశకు ధాన్యం కొనుగోళ్లు

## గ్రామాలలో అభివృద్ధి పనులు మార్చి చివరి నాటికి పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

2 లో..



## రైతుల అవసరాలకు తగిన రుణాలు అందించాలి

2 లో..

అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్

కరీంనగర్ బ్యూరో, జనవరి 2 (ప్రజాజ్యోతి)ః రైతుల అవసరాలకు తగిన విధంగా బ్యాంకర్లు రుణాలు అందించాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ (రెవెన్యూ) పేర్కొన్నారు. 2026-27 సంవత్సరానికి సంబంధించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఖరారు చేయడంపై శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో కరీంనగర్ జిల్లా సహకార



# రైతుల అవసరాలకు తగిన రుణాలు అందించాలి

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మి కిరణ్**




**కరీంనగర్ బ్యూరో, జనవరి 2 (ప్రజాజ్యోతి):** రైతుల అవసరాలకు తగిన విధంగా బ్యాంకర్లు రుణాలు అందించాల్సిన అవసరం ఉందని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మి కిరణ్ (రెవెన్యూ) పేర్కొన్నారు. 2026%--%27 సంవత్సరానికి సంబంధించిన స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ఖరారు చేయడంపై శుక్రవారం కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు లిమిటెడ్ ఆధ్వర్యంలో కరీంనగర్ జగిత్యాల సిరిసిల్ల పెద్దపల్లి జిల్లాలకు సంబంధించిన జిల్లాస్థాయి సాంకేతిక కమిటీ (డిస్ట్రిక్ లెవెల్ టెక్నికల్ కమిటీ) సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ కిరణ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ను బ్యాంకర్లు వివిధ శాఖల అధికారులు నిర?యించాలని సూచించారు. పంటల సాగులో ఖర్చులు పెరిగిన దృష్ట్యా గత సంవత్సరం కంటే సేల్ ఆఫ్ ఫైనాన్స్ ను కొంతవరకు పెంచాలని అభిప్రాయపడ్డారు వరి, పత్తి, మొక్కజొన్నతో పాటు గోధుమలు కూరగాయలు చిరుత ధాన్యాలు జొన్న రాగులు, నగదు పంటలకు అధిక రుణ పరిమితిని కల్పించాలని సూచించారు. సమావేశంలో జిల్లా అధికారులు తమ అభిప్రాయాలను వెల్లడించగా, రైతులకు రుణాల మంజూరు, ఫైనాన్సింగ్ విధానం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఆయా పంటలకు సంబంధించి పంటల సాగులో పెట్టుబడులు ఆదాయము తో పాటు వివిధ అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇందులో 20 మంది రైతులు పాల్గొని సేల్ ఆఫ్ ఫైనాన్స్ పెంచే అంశంపై వారి అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సమావేశంలో డీసీసీబీ సీఈఓ సత్యనారాయణ రావు కరీంనగర్ ఎల్డిఎం ఆంజనేయులు జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి పెద్దపల్లి, సిరిసిల్ల జగిత్యాల జిల్లాల నాబార్డ్ అధికారులు వ్యవసాయ, ఉద్యానవన, పశు సంవర్ధక మత్స్య శాఖ అధికారులు కేడీసిసి బి అధికారులు, బ్యాంకర్లు పలువురు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో శ్రీ చైతన్య హైస్కూల్ గ్లోబల్ ఏడ్జి

**గోదావరి ఖని, జనవరి 2 (ప్రజాజ్యోతి):** స్థానిక సంజయ్ గాంధీనగర్ లోని శ్రీ చైతన్య హైస్కూల్ గ్లోబల్ ఏడ్జి క్యాంపస్ విద్యార్థినిగిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్‌లో కమటం క్రిష శ్రీ ప్రతిభ ను చాటింది. హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించిన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ కార్యక్రమంలోనాట్య ఆచార్య దగ్గుల జ్యోతిర్మయి పర్యవేక్షణలో క్రిష శ్రీ ఈ కార్యక్రమంలో పాల్గొని గోదావరిఖని ఖ్యాతిని పెంచడంతో పాటు పారిశ్రామిక ప్రాంతానికి




గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా శ్రీ చైతన్య హైస్కూల్ గ్లోబల్ ఏడ్జి క్యాంపస్ చైర్మన్ శ్రీ జోజి రెడ్డి విద్యార్థిని కమటం క్రిష శ్రీ అభినందించారు. అలాగే క్రిష శ్రీ కు శిక్షణ ఇచ్చిన నాట్య ఆచార్య దగ్గుల జ్యోతిర్మయి శిష్యులే కావడం విశేషమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,వైస్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలియజేశారు.

# వనజీవి రామయ్య బయో పిక్ లో ప్రకృతి ప్రకాష్ , ప్రకృతి బ్లెస్సి



**కోనరావుపేట: జనవరి.02(ప్రజా జ్యోతి):** చెట్లే సమస్త జీవకోటికి ప్రాణదారంగా తలచి తన తుది శ్వాస వరకు మొక్కలు నాటుతూ జీవితాన్ని గడిపిన పద్మశ్రీ వనజీవి రామయ్య ఖ్యాతిని విశ్వవ్యాప్తంగా చేయాలనే ఉద్దేశంతో వనజీవి రామయ్య పేరుతో ఆయన జీవిత చరిత్రను పర్యావరణ పరిరక్షణ ఫిలిం బ్యానర్ పై ,వనజీవి చిత్రంగా రూపొందిస్తున్న సినీ దర్శకుడు వేముగంటి, మరియు మ్యూజిక్ డైరెక్టర్ బల్లెపల్లి మోహన్ లు ఈ చిత్రం నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కోన రావుపేట మండలం సుద్దాల గ్రామానికి చెందిన ప్రకృతి ప్రకాష్ , ప్రకృతి బ్లెస్సి లకు నటించే అవకాశం లభించింది. కొమురవెల్లి గ్రామంలో ఇప్పటికే ఈ చిత్ర షూటింగ్ లో జరుగగా , ప్రకృతి ప్రకాష్ , ప్రకృతి బ్లెస్సి లు టైటిల్ రోల్ పోషిస్తున్న నటుడు బ్రహ్మాజీ పైకిలక సన్నివేశాలు చిత్రీకరించారు. కోటి మొక్కలు నాటి ప్రకృతి పేరు సాధించిన పద్మశ్రీ వనజీవి రామయ్య గారిని ఆదర్శంగా తీసుకొని , లక్షల విత్తనాలను విత్తన బంతులను అడవుల్లో డ్రోన్ల ద్వారా వెదజల్లి మొక్కలు నాటిన రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యావరణ ప్రేమికులు ప్రకృతి ప్రకాష్, ప్రకృతి బ్లెస్సి వనజీవి రామయ్య బాటలో నడుస్తూ ప్రకృతి పర్యావరణ పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేస్తున్నారు .వీరి కృషిని గుర్తించి వనజీవి బయోగ్రఫీ సినిమాలో వనజీవి సినిమా సినీ దర్శకులు వేముగంటి మరియు మ్యూజిక్ డైరెక్టర్ బల్లేపల్లి మోహన్లు సినిమాలో అవకాశం కల్పించారు. అరుదైన అవకాశం ను కల్పించిన సినీ దర్శకులు వేముగంటి మ్యూజిక్ డైరెక్టర్ బల్లెపల్లి మోహన్ లు %కాణ% మామిండ్ల దశరథం ,ప్రకృతి ప్రకాష్ బ్లెస్సి కి కృతజ్ఞతలు తెలిపారు.

# అక్రమఇసుకలారీ సీజ్ వ్యక్తి రిమాండ్



**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి ):** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఎదురుగా తనిఖీలు నిర్వహిస్తూ ఉండగా ఎటువంటి ప్రభుత్వ అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ఉత్తరప్రదేశ్ రాష్ట్ర బిలాల్ జిల్లా మహబూబాపూర్ గ్రామానికి చెందిన రాహుల్ కుమార్ యాదవ్ వయసు 28 సంవత్సరాలు లారీని శుక్రవారం రోజున పట్టుకున్నట్లు ఎస్సై రాహుల్ రెడ్డి తెలిపారు లారీ డ్రైవర్ అయినా రాహుల్ కుమార్ అరెస్ట్ చేసి మెజిస్ట్రేట్ ముందు హాజరు పరచగా 14 రోజుల రిమాండ్ విధించినట్లు ఎస్సై తెలిపారు.

# రాచర్ల తిమ్మాపూర్ గ్రామ సందర్శన చేసిన నూతన పాలకవర్గం



**ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 2 (ప్రజా జ్యోతి):** ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల తిమ్మాపూర్ గ్రామానికి చెందిన నూతన పాలకవర్గం గ్రామ సందర్శన చేస్తూ ప్రాథమిక పాఠశాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల అంగన్వాడీ కేంద్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గ్రామంలోని వాడవాడలా మురికి కాలువల పైన బోరు బావుల పరిస్థితిని పరిశీలించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని కోతుల బెడద కుక్కల బెడద తొందరలోనే పూర్తి తీర్చుతామని ప్రజలకు హామీ ఇచ్చినట్టు గ్రామ సర్పంచి సర్పంచ్ అందే సుభాష్ ,ఉప సర్పంచ్ జజ్జన దేవేందర్ వార్డు సభ్యులు కనిమేని ప్రకాష్, ప్రశాంత్ , కొలకాని నరసవ్వ, పడిగల వినోద ,గోపాల్, లక్ష్మి, కార్యదర్శి సంతోష్ రెడ్డి కారోబా సాయి ప్రధానోపాధ్యాయులు కృష? హరి, కరుణ ఉపాధ్యాయులు గోపాల్ రెడ్డి ,ఆనంద్ ,అంగన్వాడి మమత నూతన పాలకవర్గానికి ఆత్మీయ సన్మానాన్ని నిర్వహించారు.

# లక్ష్మీపల్లి లో మద్యం అమ్మితే 10వేలు జరిమానా

**అక్రమ మద్యం అమ్మిన వారిని పట్టిస్తే 2వేలు**

**జమ్మికుంట, జనవరి02 ( ప్రజాజ్యోతి ):** ఇల్లందకుంట మండలం లక్ష్మీపల్లిలో శుక్రవారం సర్పంచ్ ముష్కే రేణుక - కుమారస్వామి అధ్యక్షతన జరిగిన గ్రామసభలో మద్యం అమ్మితే 10 వేల జరిమానా విధిస్తామని ఏకగ్రీవంగా తీర్మానించారు.. మద్యం వల్ల పెరుగుతున్న కుటుంబ కలహాలు, యువత పెడదారి పడకుండా, గొడవలకు చెక్ పెట్టేందుకు కుల సంఘాల విజ్ఞప్తి మేరకు ఈ నిర?యం తీసుకున్నారు. అక్రమ మద్యం విక్రయదారులను పట్టించిన వారికి రూ. 2 వేల పారితోషికం అందజేస్తామని పాలకవర్గం ప్రకటించింది.



## సర్పంచుల ఫోరం అధ్యక్షురాలికి ఘనంగా సన్మానం



**తిమ్మాపూర్ జనవరి 2 ( ప్రజాజ్యోతి ):**
కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షురాలు, మన్నెంపల్లి సర్పంచ్ పొన్నం సునీత అనిల్ గౌడ్, ఉపసర్పంచ్ బూడిద కిశోర్‌ను గ్రామ హమాలీ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సత్కరించారు. సంఘ నాయకులు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ హమాలీలకు అండగా ఉంటానని తెలిపారు. సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో హమాలీ సంఘం అధ్యక్షులు నాంపల్లి తిరుపతి,ఉపాధ్యక్షులు కొలిపాక మధు,హమాలీ సంఘం సభ్యులు పాల్గొన్నారు .

## చిన్న కల్వలలో యూరియా అందుబాటులోకి

**సుల్తానాబాద్ జనవరి2 ( ప్రజా జ్యోతి) :**
సుల్తానాబాద్ మండలంలోని చిన్న కల్వల ప్రాథమిక సహకార సంఘం గోదాంలో రైతులకు అవసరమైన యూరియా ఎరువులు అందుబాటులోకి వచ్చాయి. మొత్తం 400 యూరియా బ్యాగులను ఆన్‌లైన్ బుకింగ్‌కు ఉంచినట్లు సొసైటీ ప్రత్యేక అధికారి ముషాహీర్ అహ్మద్, సీఈఓ రమేష్ తెలిపారు.యూరియా అవసరమైన రైతులు ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ ద్వారా ముందుగానే బుకింగ్ చేసుకోవాలని వారు సూచించారు. ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న రైతులకు చిన్న కల్వల ప్రాథమిక సహకార సంఘం ప్రాంగణంలో యూరియా పంపిణీ చేయనున్నట్లు వెల్లడించారు.వ్యవసాయ పనులకు ఈ యూరియాను రైతులు సకాలంలో వినియోగించుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా ఏసీపీ ప్రశాంత్ రెడ్డి జన్మదినం వేడుకలు

### పేదలకు బియ్యం పంపిణీ

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జనవరి 2:**
డైనమిక్ పోలీస్ అధికారి ఏసీపీ పింగిళి ప్రశాంత్ రెడ్డి పుట్టినరోజును పురస్కరించుకుని పెద్దపల్లి జిల్లా పాలకుర్తి మండలం కన్నాల గ్రామంలో శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామంలోని పలు నిరుపేద కుటుంబాలకు బియ్యం పంపిణీ చేసి వారి ఆకలి తీర్చారు.సామాజిక సేవా కార్యకర్త, లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు గ్రహీత దేవి లక్ష్మీనర్సయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగగా, కన్నాల మొదటి వార్డు సభ్యురాలు కాసర్ల రాజేశ్వరి సహకారం అందించారు. పుట్టినరోజును పుణ్యకార్యాలతో జరుపుకోవడం ప్రశంసనీయమని గ్రామస్తులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా దేవి లక్ష్మీనర్సయ్య మాట్లాడుతూ, ఏసీపీ ప్రశాంత్ రెడ్డి తన విధి నిర్వహణలో ఎక్కడా రాజీ పడకుండా ప్రజలకు న్యాయం అందించారని అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు కొండంత ధైర్యంగా నిలిచి భరోసా కల్పించిన అధికారిగా ఆయన ప్రత్యేక గుర్తింపు పొందారని తెలిపారు. జమ్మికుంట కీర్తిని రాష్ట్రంతో పాటు దేశవ్యాప్తంగా చాటిచెప్పిన అధికారిగా ప్రశాంత్ రెడ్డిని కొనియాడారు. పుట్టినరోజు సందర్భంగా పేదలకు బియ్యం పంపిణీ చేయడం గర్వంగా ఉందని పేర్కొన్న ఆయన, పటిష్టమైన పోలీస్ వ్యవస్థకు ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఒక అంబాసిడర్ లాంటివారని ప్రశంసించారు. ఆయన ఆయురారోగ్యాలతో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.



## ధర్యాపూర్ఆదర్శ పాఠశాలను సందర్శించిన సర్పంచ్ రాపెల్లి రాజయ్య

### విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పై ప్రత్యేక శ్రద్ధ వహించి నాణ్యమైన భోజనం అందించాలి



**ముత్తారం జనవరి ,02 (ప్రజా జ్యోతి):**
మండలంలోని దర్యాపూర్ ఆదర్శ పాఠశాలను శుక్రవారం ఆ గ్రామ సర్పంచ్ రాపల్లి రాజయ్య ఉపసర్పంచ్ తో కలిసి సందర్శించారు.విద్యార్థులకు స్వయంగా మధ్యాహ్న భోజనం వడ్డించి, విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నాణ్యత, పరిశుభ్రత, వంటగది నిర్వహణ పరిస్థితులపై సంబంధిత సిబ్బంది,ఉపాధ్యాయులను అడిగి తెలుసుకుని విద్యార్థులకు పోషకాహారం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఇటీవల ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనుల కొరకు కేటాయించిన పనులను సందర్శించి నాణ్యత ప్రమాణాలు పాటించాలని,త్వరితగతిన పనులు పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయ బృందం, ప్రిన్సిపాల్ కేసర్ సంతోష్ సహా ఉపాధ్యాయులతో కలిసి సర్పంచ్ రాపెల్లి రాజయ్య, ఉప సర్పంచ్ కలవేన సమ్మక్క చేరాలు లను ఘనంగా శాలువాతో సన్మానించారు.

## ముందస్తు జాగ్రత్తలో త్రాగునీటి సరఫరా పై ప్రత్యేక పరిశీలన



**ముత్తారం జనవరి, 02 (ప్రజా జ్యోతి):**
మండలంలోని ఓడేడు గ్రామంలో వాటర్ ట్యాంకుల నుండి ఇంటింటికి వెళ్లే పైప్ లైన్లు లీకేజీలు గుర్తించి మరమ్మతులు చేయించాలని గ్రామీణ త్రాగునీటి సరఫరా ఏ, ఈ మరియు మిషన్ భగీరథ ఎఈ లతో ఓడెడ్ సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. అంబేద్కర్ కాలనీలో ఇంటింటికి తిరుగుతూ నల్లా కనెక్షన్లు ఏ విధంగా పనిచేస్తున్నాయో పరిశీలించడం జరిగింది. లీకేజీలు ఉన్నచోట వెంటనే మరమ్మతులు చేయించాలని దీనికి సంబంధించి అంచనా వ్యయం సిద్ధం చేయమని అధికారుల కు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోతిపెద్ది కవిత కిషన్ రెడ్డి తో పాటు ఉపసర్పంచ్ దాసరి ప్రశాంత్, వార్డు మెంబర్లు, పంచాయతీ కార్యదర్శి బూర్ల రాజేందర్ కారోబార్ ప్రభాకర్, పంపు డ్రైవర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం

### 2026 లో భాగంగా వివిధ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు- ఆర్టీవో రంగారావు



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జనవరి -02:**
పెద్దపెల్లి జిల్లాలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం పురస్కరించుకొని వివిధ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ఆర్టీవో రంగారావు తెలిపారు. శుక్రవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2026 కార్యక్రమం లో భాగంగా పెద్దపల్లి జిల్లాలోని వివిధ పాఠశాలలో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు ,రోడ్డు భద్రతపై అవగాహన ప్రతిజ్ఞ చేయించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఇండియా మిషన్ హై స్కూల్ ,మాస్టర్ మైండ్స్ స్కూల్ దొంగతుర్తి, జడ్.పి.హెచ్.ఎస్ నారాయణపూర్, సుల్తానాబాద్, జడ్.పి.హెచ్.ఎస్ నిట్టూర్, పెద్దపల్లి, క్రెసెంట్ స్కూల్, పెద్దపల్లి, ప్రభుత్వ జూనియర్ కళాశాల, ధర్మారం, ప్రాథమిక ఉన్నత పాఠశాల, రంగంపల్లి,పెద్దపల్లి పాఠశాలలలో విద్యార్థిని, విద్యార్థులకు సీటు బెల్టుపై అవగాహన కార్యక్రమం, సీటు బెల్టు పెట్టుకున్న వారికి శుభాకాంక్షలు తెలియజేస్తు వారికి గులాబీ పువ్వులు అందజేయడం జరిగినది,పెద్దపల్లి ఆర్టిఏ కార్యాలయం లో రహదారి భద్రతా ప్రతిజ్ఞ లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని ఆర్టీవో తెలిపారు.

## ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ సజావుగా జరగాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

### ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,,(ప్రజాజ్యోతి), జనవరి-02:**
జిల్లాలో ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అదనపు కలెక్టర్ లు జే. అరుణ శ్రీ, డి. వేణు , ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ వనజా దేవి లతో కలిసి ఎస్.ఐ.ఆర్ నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఎస్.ఐ.ఆర్ 2002 జాబితా తో ఎస్.ఎస్.ఆర్ 2025 జాబితా సరిచూస్తూ కామన్ గా ఉన్న పేర్లు మ్యాపింగ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి పట్టణం గ్రామం పరిధిలోని బూత్ స్థాయి అధికారులను రెగ్యులర్గా మానిటర్ చేస్తూ ఓటర్ మ్యాపింగ్ ప్రక్రియ పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు గంగయ్య, సురేష్, తహసిల్దార్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో అభివృద్ధి పనులు మార్చి చివరి నాటికి పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**అభివృద్ధి పనులపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి-02:-** గ్రామాలలో అభివ ృద్ధి పనులు మార్చి చివరి నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షలి సమీక ృత జిల్లా కలెక్టరేట్ లో గ్రామీణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివ ృద్ధి పనులపై పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మండలాల్లో పంచాయతీరాజ్ శాఖ పరిధిలో వివిధ గ్రాంట్స్ క్రింద చేపట్టిన అభివ ృద్ధి పనులను జనవరి , ఫిబ్రవరి,మార్చి మాసాలలో 2026 చివరి వరకు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. పంచాయతీ రాజ్ శాఖ పరిధిలో అవసరమైన నూతన పనుల ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ తెలిపారు.కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలలు, తహసిల్దార్ కార్యాలయాలలో చేపట్టిన అభివ ృద్ధి పనులను ప్రత్యేకంగా పరిగణించి పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. గుత్తేదారులు నుంచి టెండర్లు రాని అభివ ృద్ధి పనులను పరిశీలించి పది రోజులలో ఆ పనులు గ్రౌండ్ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. గ్రామ పంచాయతీలలో నూతనంగా పాలకవర్గం ఏర్పాటైన నేపథ్యంలో ఎటువంటి అభివ ృద్ధి పనులు పంచాయతీ తీర్మానం లేకుండా చేపట్టడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. శాశ్వతంగా నిలిచిపోయే విధంగా అభివ ృద్ధి పనులను గ్రామాలలో చేపట్టాలని, వాటికి గ్రామ పంచాయతీ తీర్మానం అత్యవసరమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎస్ఈ పంచాయతీ రాజ్ టి.ఏ.చక్రవర్తి ఈఈ పంచాయతీరాజ్ శంకరయ్య, డీఈ లు అప్పల నాయుడు, రాజమౌళి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో పారిశుధ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పై అసిస్టెంట్ ఇంజనీర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి**

**ఎన్నికలు ముగిసిన 45 రోజులలో అభ్యర్థులు ఎన్నికల వివరాలు సమర్పించాలి**

**గ్రామాలలో అక్రమ నిర్మాణాల నిరోధనకు చర్యలు**

**ఉపాధి హామీ పనులు , ఇందిరమ్మ ఇండ్ల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజా జ్యోతి), జనవరి-02:** గ్రామాలలో పారిశుధ్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శుక్రవారం సమీక ృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఉపాధి హామీ పనులు , ఇందిరమ్మ ఇండ్ల , ఇందిరమ్మ ఇండ్ల పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి సాంకేతిక సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కరించామని, ఏఈ లు ఇండ్ల గ్రౌండింగ్ పై అధిక శ్రద్ధ వహించాలని కలెక్టర్ సూచించారు. ఇండ్ల నిర్మాణంలో ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే పీడీ హౌసింగ్ కు రిపోర్ట్ పంపాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించి నరేగా చెల్లింపులు సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. నరేగా సంబంధించిన ఇందిరమ్మ ఇండ్ల పనులు వివరాలు వెంటనే నమోదు కావాలని కలెక్టర్ సూచించారు. నరేగా సిబ్బంది అటెండెన్స్ పక్కగా నమోదు చేయాలని అన్నారు. పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు 45 రోజుల లోగా ఎన్నికల వ్యయ వివరాలు సమర్పించాల్సి ఉంటుందని లేని పక్షంలో అభ్యర్థి పై అనర్హత వేటు పడే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. గెలుపోటములతో సంబంధం లేకుండా పంచాయతీ ఎన్నికలలో పోటీ చేసిన ప్రతి ఒక్కరు ఎన్నికలు ముగిసిన 45 రోజుల లోపు ఎన్నికల వివరాలను సమర్పించాలని కలెక్టర్ పేర్కొన్నారు.పంచాయతీలలో పారిశుధ్య నిర్వహణకు మండల పంచాయతీ అధికారులు బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. గ్రామాలలో ఓపెన్ ప్రదేశాలలో చెత్త ఉండడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. పంచాయతీలలో అనుమతులు లేకుండా ఇండ్ల నిర్మాణం జరిగితే సంబంధిత పంచాయతీ కార్యదర్శులను విధుల నుంచి తొలగించడం జరుగుతుందని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్రామాల పరిధిలో అక్రమ నిర్మాణాలు జర్గకుండా చూడడం పంచాయతీ కార్యదర్శుల బాధ్యతని కలెక్టర్ తెలిపారు. అక్రమ నిర్మాణాలకు ఎటువంటి విద్యుత్, త్రాగు నీటి కనెక్షన్లు ఇవ్వడానికి వీలు లేదని అన్నారు. గ్రామాలలో ఎక్కడైనా త్రాగునీటి సమస్యలు ఉంటే వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు. గ్రామాల్లో వాచ్ అండ్ వార్డ్ నిధులు ఎవరికి మంజూరు చేస్తున్నాం, అక్కడ మొక్కలు ఎన్ని పెరుగుతున్నాయి వంటి అంశాలను పరిశీలించాలని అన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివ ృద్ధి అధికారి కాళిందిని , జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య పీడీ హౌసింగ్ రాజేశ్వర్, ఎంపిడీఓలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపల్లి పొత్తూరు డబుల్ రోడ్డు నిర్మాణం పనులు అక్టోబర్ వరకు పూర్తి

**అసెంబ్లీలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి ప్రశ్నకు**

**రోడ్లు,భవనాలశాఖ మంత్రి వెల్లడి**

**తిమ్మాపూర్ జనవరి 2( ప్రజాజ్యోతి ):** అక్టోబర్ వరకల్లా గుండ్లపల్లి పొత్తూర్ డబుల్ రోడ్డు నిర్మాణం పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు,భవననాల శాఖామాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు. శుక్రవారం అసెంబ్లీలో మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అడిగిన అనుబంధ ప్రశ్నకు మంత్రి వెంకటరెడ్డి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు.ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ కోరిక మేరకు గుండ్లపల్లి-పొత్తూర్ డబుల్ రోడ్ నిర్మాణానికి 71 కోట్ల రూపాయలు మంజూరు చేశామని మంత్రి చెప్పారు.కొండాపూర్,జంగాలపల్లి,చాకలివారిపల్లి,చొక్కారావుపల్లి,మాద ాపూర్, గన్నేరువరం మీదుగా పొత్తూర్ వరకు 21 కిలోమీటర్ల పొడవున ఉన్న సింగిల్ రోడ్ ను డబుల్ లైన్ రోడ్డుగా మార్చి స్టేట్ హైవేతో అనుసంధిస్తున్నామన్నారు. గ్రామాలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించే విధంగా ఈ రహదారి నిర్మాణం చేపట్టామని మంత్రి వివరించారు. ఈ రహదారి రాజీవ్ రహదారి వద్ద ప్రారంభమై 8 గ్రామాల మీదుగా ఒక వైపు కరీంనగర్ జిల్లా కేంద్రానికి, మరో వైపు సిరిసిల్ల జిల్లా కేంద్రానికి అనుసంధానమై ఉందన్నారు. ఈ పనిని 24 నెలల్లో పూర్తి చేయాలని ఎంఎస్ రియల్ కన్ స్ట్రక్షన్స్ తో ఒప్పందం చేసుకున్నామని, సదరు కాంట్రాక్టర్ ఇప్పటి వరకు 3.5 కిలోమీటర్ల పొడవున పని పూర్తి చేశారని,అలాగే కిలో మీటర్ పొడవున కాంక్రీట్ రహదారి పనులు జరిగాయని, జరిగిన పనుల విలువ రూ 10.50 కోట్ల మేరకు ఉంటుందని, మిగితా పనులు వివిధ దశల్లో ఉన్నాయని మంత్రి చెప్పారు. డబుల్ రోడ్ నిర్మాణంలో జాప్యం గురించి తన ద ృష్టికి వచ్చిన వెంటనే అధికారులతో సమీక్షించి 2026 అక్టోబర్ నాటికి పూర్తి చేయమని ఆదేశించినట్టు చెప్పారు. కాంట్రాక్టర్ కమాలుద్దీన్ తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారని ,అతనికి చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు కూడా వెంటనే ఇప్పిస్తానని మంత్రి వెంకటరెడ్డి ఎమ్మెల్యే కవ్వంపల్లికి హామీ ఇచ్చారు.

# నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మేర సంఘం సభ్యులు

**ధర్మారం,జనవరి 2( ప్రజా జ్యోతి న్యూస్):** మండలంలోని నూతన ధర్మారం సర్పంచ్ దాగేటి రాజేశ్వరి,ఉప సర్పంచ్ ఎలిగేటి మల్లేశం,యువ నాయకులు దాగటి ఉదయ్ లను మేర సంఘం ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాలతో ఘనంగా సన్మానించి,ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మామిడిశెట్టి శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఓదెల నరేష్, కోశాధికారి కందుల సతీష్, ఉపాధ్యక్షులు మామిడిశెట్టి కొండయ్య,కొత్తకొండ నాగేష్, ప్రచార కార్యదర్శి కందుల మల్లేశం,ఉప ప్రచార కార్యదర్శి ఓదెల సంతోష్,ఉప కోశాధికారి ఓదెల రమేష్, కార్యవర్గ సభ్యులు మామిడిశెట్టి తిరుపతి,రాపర్తి గంగాధర్,శర్విన్ తదితరులు పాల్గొన్నారు.





## ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న రెవెన్యూ అధికారులు

ఎల్లారెడ్డిపేట డిసెంబర్2(ప్రజా జ్యోతి ): ఎల్లారెడ్డిపేట మండలంలోని పదిరా గ్రామం నుంచి ఇసుక అక్రమంగా తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను ఎల్లారెడ్డిపేట మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ శ్రావణ్ పట్టుకున్నారు ఉదయం 10:00 నుండి ఇసుక తరలించేందుకు అనుమతి ఉండగా ఇసుక ట్రాక్టర్ యజమానులు ఉదయము 5 గంటల నుండి ఇసుకను తరలించడంతో రెవెన్యూ అధికారులు పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు .అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.



## వీణవంక మండల తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన గ్రామ నాయకులు



వీణవంక, జనవరి 2 ( ప్రజాజ్యోతి ): వీణవంక మండల తహసీల్దార్ అనుపమను, మామిడాలపల్లి సర్పంచ్ రామోజు చంద్రమౌళి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గ్రామానికి సంబంధించిన పలు సమస్యల అంశాలపై చర్చించారు. ఈ భేటీలో మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎండీ సాహెబ్ హుస్సేన్, నాయకులు కంకణాల జగదీశ్వర్ రెడ్డి, కనకం వెంకటస్వామి, గ్రామ జీపీఓతో పాటు ఇతర నాయకులు పాల్గొన్నారు. గ్రామ ప్రజల అవసరాలపై తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు.

## మహిళలు ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

### మహిళా సాధికారత కోసం ప్రతిఒక్కరు పాటుపడాలి

### సాధికారత కోఆర్డినేటర్ దయ అరుణ

ధర్మారం,జనవరి 2(ప్రజా జ్యోతి న్యూస్):మండలంలోని బొమ్మరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో గ్రామ ప్రజలకు పెద్దపల్లి జిల్లా కేంద్ర సాధికారత కోఆర్డినేటర్ దయా అరుణ అవగాహన కల్పించారు.




ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అరుణ మాట్లాడుతూ... పెద్దపల్లి జిల్లాలోని మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మహిళా శిశు సంక్షేమ శాఖ యొక్క సేవలు,మహిళా హక్కులు,ప్రభుత్వ పథకాలు వాటి వినియోగం,మాదక ద్రవ్యాల వల్ల జరుగుతున్న నష్టాలను వివరించారు. అలాగే పని ప్రదేశాల్లో లైంగిక వేధింపులు,బాల్య వివాహ నిషేధ చట్టం 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సంవత్సరాలు నిండక ముందే పెళ్ళి చేసుకున్నట్లయితే వాటి వల్ల కలిగే మానసిక,శారీరక ఆర్థిక, అనర్థాలపై అవగాహన కల్పించారు. అలాగే అంగన్వాడీ సెంటర్2లో పిల్లలతో అక్షరాభ్యాసం,అన్నప్రాసన్న కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ధార రాజ్ కుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి అజ్మీరా నందులాల్ నాయక్,అంగన్వాడీ టీచర్లు బుచ్చమ్మ,కవిత, ఏఎన్ఎం డి.అరుంధతి, ఆశా కార్యకర్తలు కళావతి,స్వప్న, వార్డు మెంబర్లు తిరుపతి, లక్ష్మి,గణి స్త్రీలు,బాలింతలు, యువకులు,మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## సుల్తానాబాద్‌లో బ్యాంకులు ఏటీఎంల భద్రతపై పోలీసుల విస్తృత తనిఖీలు



సుల్తానాబాద్: జనవరి 2 (ప్రజా జ్యోతి): సుల్తానాబాద్ పట్టణం అలాగే మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న బ్యాంకులు, ఏటీఎం కేంద్రాల్లో భద్రతా ఏర్పాట్లపై పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. నేరాల నివారణ, ప్రజల ఆర్థిక లావాదేవీలకు పూర్తి భద్రత కల్పించే దిశగా శుక్రవారం సుల్తానాబాద్ సీఐ సుబ్బారెడ్డి తో కలిసి ఎస్సై చంద్రకుమార్ విస్తృత స్థాయి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లోని అన్ని బ్యాంకులు, ఏటీఎం కేంద్రాలను పోలీసులు సందర్శించి అక్కడ ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, అలారం వ్యవస్థ, విద్యుత్ లైటింగ్ ఏర్పాట్లు, భద్రతా సిబ్బంది విధులు, ఇతర రక్షణ చర్యలను సవివరంగా పరిశీలించారు. సీసీ కెమెరాలు సక్రమంగా పనిచేస్తున్నాయా,రికార్డింగ్‌నిల్వలుసరిగ్గాభద్రపరచబడుతున్నాయా అన్న అంశాలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. ఎక్కడైనా భద్రతలో లోపాలు, నిర్లక్ష్యం ఉన్నట్టు గుర్తిస్తే వాటిని తక్షణమే సరిదిద్దాలని సంబంధిత బ్యాంకు మేనేజర్లు, సిబ్బందికి సూచనలు చేశారు. ఏటీఎం కేంద్రాల వద్ద రాత్రివేళ సరైన లైటింగ్ ఉండాలని, అలారం వ్యవస్థ ఎప్పటికప్పుడు పనిచేసేలా చూసుకోవాలని ఆదేశించారు. ప్రజలు నిరభ్యంతరంగా బ్యాంకింగ్ లావాదేవీలు నిర్వహించేందుకు పోలీసు శాఖ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ కొనసాగిస్తుందని, అనుమానాస్పద వ్యక్తులు లేదా ఘటనలు గమనిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. భద్రతా ప్రమాణాల పటిష్టతతోనే నేరాలను అరికట్టవచ్చని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంకు మేనేజర్లు పోలీస్ సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

## మల్లన్నపల్లిలో సమస్యకు పరిష్కారం - సర్పంచ్ సరోజన మధుకర్ రెడ్డి చర్యకు ప్రశంసలు




వీణవంక, జనవరి 2 ( ప్రజాజ్యోతి ): వీణవంక మండలం మల్లన్నపల్లి గ్రామ సర్పంచ్ కలకొండ సరోజన మధుకర్ రెడ్డి పాలనలో గ్రామం అభివృద్ధి బాటలో దూసుకుపోతోంది. గ్రామంలో ఉన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరిస్తూ ముందుకెళ్తున్నారు. బ్రాహ్మణపల్లి నుంచి మల్లన్నపల్లి వరకు రోడ్డుకు ఇరువైపుల పెరిగిన చెట్ల పొదల కారణంగా వాహనదారులు, గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను గమనించిన సర్పంచ్ సరోజన మధుకర్ రెడ్డి తన స్వంత ఖర్చులతో జేసీబీ ఏర్పాటు చేసి, రోడ్డుకు ఇరువైపుల ఉన్న చెట్లను తొలగింపజేశారు. ఎన్నో రోజులుగా ఉన్న సమస్యకు పరిష్కారం లభించడంతో వాహనదారులు, గ్రామస్తులు సర్పంచ్‌ను అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాభివృద్ధిపై సర్పంచ్ చూపుతున్న చొరవకు మల్లన్నపల్లి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## బొగ్గు ఉత్పత్తితో పాటు సంక్షేమానికి పెద్దపీట-ఆర్జీవన్ లో 90శాతం బొగ్గు ఉత్పత్తి

### గ్రీన్ రామగుండంగా తీర్చి దిద్దుతాం-ఆర్జీవన్ జీఎం లలిత్ కుమార్




గోదావరిఖని , జనవరి 2(ప్రజా జ్యోతి): సింగరేణి యాజమాన్యం బొగ్గు ఉత్పత్తి తోపాటు కార్మిక సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు ఆర్జీవన్ జీఎం డి.లలిత్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఆర్జీవన్ జీఎం కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025-26 ఆర్థిక సంవత్సరం డిసెంబర్ లో 4,04,700 టన్నుల లక్ష్యానికి గాను 3,62,298 టన్నుల బొగ్గు ఉత్పత్తి,ఏప్రిల్ నుంచి డిసెంబర్ వరకు 33,02,400 లక్ష్యానికి గాను 29,62,971 టన్నుల తో 90 శాతం సాధించినట్లు వెల్లడించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని గ్రీనరీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని,దీనిలో భాగంగా ఈ ప్రాంతంలో ఇప్పటివరకు సుమారు మూడున్నర కోట్ల మొక్కలు నాటామని,5 పబ్లిక్ పార్కులు,14 గార్డెన్లను అభివృద్ధి చేశామని,చుట్టుపక్కల గ్రామాలలో రూ.7 కోట్ల వ్యయంతో ఆర్ వో ప్లాంట్స్, రోడ్స్,ఓపెన్ డ్రైన్స్, సోలార్ లైట్స్ బయో టాయిలెట్స్ నిర్మించామని,స్థానిక ప్రధాన చౌరస్తాలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని,హెచ్డిఎఫ్సి బ్యాంకు ద్వారా కాంట్రాక్టు వర్కర్లకు రూ.30 లక్షల ప్రమాద బీమా కల్పించామని,ఈ ఎస్ ఐ సౌకర్యం కోసం తగిన చర్యలు తీసుకుంటున్నామని జీఎం కార్యాలయంలో రూ.13 లక్షల వ్యయంతో మహిళా ఉద్యోగుల కోసం క్రెచ్ ప్రారంభించామని,గుండె సంబంధిత వ్యాధుల చికిత్స కోసం సింగరేణి ఏరియా ఆసుపత్రిలో క్యాత్ లాబ్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయని తెలిపారు. ముస్లింల కోసం గ్రేవీ యార్డ్,హిందువుల స్మశాన వాటిక అభివృద్ధి పనులు ప్రారంభించామని వివరించారు. విలేఖరుల ఈ సమావేశంలో ఎస్.ఓ టు జియం కే.చంద్రశేఖర్,ఏజీఎం (ఐఈ) ఎ.ఆంజనేయులు,ఏపీఎంఓ బి.అంబిక,డీజీఎం (సివిల్) కె.డి.ఎన్.వరప్రసాద్,డీజీఎం(ఫారెస్ట్రీ),బి.కర?,డీజీఎం (ఏరియా వర్క్‌షాప్)జితేందర్‌సింగ్,డీజీఎం(ఫైనాన్స్),ధనలక్ష్మిభాయి,డీజీఎం (ఎక్స్‌ప్లోరేషన్),టి.రమేష్,సెక్యూరిటీఆఫీసర్ ఓ.వీరారెడ్డి,పర్సనల్ జనరల్‌మేనేజర్,ఎం.రవీందర్‌రెడ్డి,డిప్యూటీపర్సనల్‌మేనేజర్,వేణు, సీనియర్.పి.ఓలు,శ్రావణ్‌కుమార్,హనుమంతరావు,ఎస్ఓఎం(క్వాలిటీ),బి.బ్రహ్మజి,డీజీఎం(సీఎస్పీ)యన్.నారాయణమూర్తి పాల్గొన్నారు.

# జమ్మికుంట లో గ్రామీణ ఉపాధి హామీ నిధుల సామాజిక తనిఖీ

**-20 గ్రామాల నిధులు పరిశీలన-నిధుల తేడా ని గుర్తించిన అధికారులు**

**-ఎంపీడీఓ పద్మావతి**



**జమ్మికుంట, జనవరి02 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము సామాజిక తనిఖీ ఎంపీడీఓ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించారు.. 20గ్రామాలకు సంబంధించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము 16 వ విడత సామాజిక తనిఖీ ప్రజా వేదిక కార్యక్రమంలో 2024 -25 లో ఉపాధి హామీ పథకం కి వచ్చిన నిధులు వివరాలు, కూలీలకు చెల్లించిన వేతనాల రేట్లు తనిఖీ చేశారు. 20 గ్రామాల్లో 4గ్రామాల నిధులు సక్రమంగా ఖర్చు అయ్యాయని తెలిపారు. మిగిలిన 16 గ్రామాల్లో నిధుల వినియోగం సక్రమంగా లేనట్లు గుర్తించినట్లు తెలిపారు..1,93,053 రూపాయలు,వావిలాల గ్రామంలో 29,890, మడిపల్లి గ్రామంలో 6089 రూపాయలు తేడా వచ్చినట్లు పరిశీలించి నట్లు తెలిపారు..మిగిలిన గ్రామాల్లో కొద్ది పాటి నగదు తేడా ఉన్నట్లు పేర్కొన్నారు.. నిధుల తేడా వచ్చినా గ్రామాల ఫీల్డ్ అధికారులు సంజాయిషీ ఇవ్వాలని, నిధులు చూపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు డీఆర్డీవో శ్రీధర్, అసిస్టెంట్ విజిలెన్స్ అధికారి వెంకటేశ్వర్ రెడ్డి, అంబుడ్సుమెన్ పర్సన్ లక్ష్మీనారాయణ, క్వాలిటీ కంట్రోల్ అధికారి హరిక ృష, ప్లాంటేషన్ మేనేజర్ ఎస్ఆర్పి సత్యనారాయణ, సామాజిక తనిఖీ ఎస్ఆర్పి.ఎం, ఏపీ ఓ లక్ష్మణ్, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఫీల్డ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



**జమ్మికుంట, జనవరి02 ( ప్రజాజ్యోతి ):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, విద్యారంగ సమస్యలతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రామారపు వెంకటేష్ అన్నారు. హుజురాబాద్ లో నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ మహాసభ లో రామారావు మాట్లాడుతూ.. సిఎం రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రి ని ఏర్పాటు చేసి సమస్యల పరిష్కార దిశగా పనిచేయాలని అన్నారు. హుజురాబాద్ నియోజక వర్గంలో గురుకుల పాఠశాలలకు సొంత భవనాలు లేవని బిసి సంక్షేమ హాస్టళ్లు బాలికల హాస్టల్స్ శిథిలా వస్థలో ఉన్నాయని వాటికి సొంత భవనాలు నిర్మించాలని, నూతన గ్రంథాల యం నిర్మించాలని అందాల పోటీలు నిర్వహించడానికి ఉన్న నిధులు పేద విద్యార్థులు ఉండే ప్రభుత్వ హాస్టల్ గురుకుల పాఠశా లలకు ఎందుకు నిధులు వస్తలేవని ప్రశ్నించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యావ్యతిరేక విధానాలను మానుకొని ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి చర్యలు తీసుకోవాలని కోరారు వచ్చే రెండు నెలల్లో వార్షిక పరీక్షలు ఉన్న నేపథ్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి చొరవతీసుకోని మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.. అనంతరం మండల నూతన కమిటీని నియమించడం జరిగింది. మండల అధ్యక్షుడిగా బండి నిఖీల్, కార్యదర్శిగా రాపెల్లి రోహిత్, ఉపాధ్యక్షుడిగా కదారి శివాజీ, సహాయ కార్యదర్శిగా కయితాల అవినాష్, కోశాధికారిగా చిన్నోజు రాధాక ృష? సభ్యులు రషద్ బాబా, లక్ష్మణ్, అంజీ, హర్షిత్, వరుణ్, రాము, ఎండీ రెజ్వీన్, ప్రవణ్, శివా, సాయి చరణ్ ఎన్నికైనారు.

# కృష వైన్స్ షాప్ ని వేరే చోటుకు తరలించాలని పిర్యాదు

**బిజెపి పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు**




**జమ్మికుంట, జనవరి02 ( ప్రజాజ్యోతి ) :** జమ్మికుంట లో నిర్వహిస్తున్న కృష వైన్స్ షాప్ వేరే ప్రదేశం కి తరలించాలని ఎక్సైజ్ సిఐ కి బిజెపి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. బిజెపి పట్టణ అధ్యక్షులు కొలకాని రాజు మాట్లాడుతూ.. ప్రభుత్వ జూనియర్ ,డిగ్రీ కళాశాలలకు, ప్రైవేటు పాఠశాలలకు సమీపంలో కృష వైన్స్ షాప్ నిర్వహణ తో విద్యార్థులకు, గృహిణి లకు మందుబాబుల తో ఇబ్బంది అవుతుందని పిర్యాదు చేశారు. యువ విద్యార్థులు చెడు అలవాట్లకు గురాయ్యే అయ్యే అవకాశం ఉందని, గీతామందిర్, కన్యకాపరమేశ్వరి గుళ్ళకు వెళ్ళే మహిళా భక్తులకు కూడా ఇబ్బందులు తప్పడం లేదని తెలిపారు, ఇప్పటికైనా రాష్ట్ర రహదారికి అనుకొని, కళాశాలలకు దగ్గర ఉన్న కృష వైన్ షాప్ ను వేరే చోటుకు తరలించాలని అన్నారు. అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని లేనియెడల ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఓబీసీ మోర్చ ప్రధానకార్యదర్శి ఆకుల రాజేందర్, దొంతుల రాజ్ కుమార్, రాజేష్ ఠాకూర్, కైలాసకోటి గణేష్, దాసరి రవిందర్, యాంసాని సమ్మయ్య, అప్పాల రవిందర్, కొండపర్తి ప్రవీణ్, మురికి మహేష్, ఇటుకాల స్వరూప, నిరుపమా రాణి, బచ్చు శివన్న, కొండ్లె నగేష్, దొడ్డే వేణుగోపాల్, మెరుపురి రాజు, ఉడుగుల మహేందర్, పొనగంటి రవి, తూడి రవిచందర్, ఆవాంచ వెంకటేష్, ఆకుల పోచయ్య, తిరుపతి, సిరియాల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గంగారం పందిళ్ళ గ్రామాల మహిళలకు చీరలు అంఅందజేత



**కాల్వశ్రీరాంపూర్. జనవరి 2 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని. గంగారం పందిళ్ళ గ్రామాల్లోని మహిళలకు. శనివారం రోజున చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. సర్పంచులు కొమురయ్య. జ్యోతి. ఏపిఎం .రవికుమార్. ఐకెపి సీసీ శారద. ఉప సర్పంచ్లు . మేడి అశోక్. ధర్మల రవి. తదితరులు పాల్గొన్నారు.

# వారబంధి పద్ధతిలో రైతులకు సాగు నీటి విడుదల



**జమ్మికుంట, జనవరి02 ( ప్రజాజ్యోతి ):** ఎస్సారెస్పీ నుండి వారబంధి పద్ధతిలో సాగు నీటిని శుక్రవారం విడుదల చేశారు. శుక్రవారం ఉదయం ఇల్లందకుంట, జమ్మికుంట మండలాల రైతులకు చివరి ఆయకట్టుకు వరకు కాల్వ నీళ్లు అందాయి.వారబంధి పద్ధతిలో వారానికి 8 రోజుల చొప్పున 6వారాల పాటు మొత్తంగా సుమారు 48 రోజులు నీటి విడుదల చేయనున్నారు. అధికారులు రైతాంగానికి పలు సూచనలు చేశారు.. కేవలం ఆరుతడి పంటలను మాత్రమే సాగు చేసుకోవాలని పేర్కొన్నారు. ప్రతిరోజు 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయనున్నారు.

# హుజురాబాద్ లో విద్యారంగంపై డిటిఎఫ్ విద్యా సదస్సు

**జమ్మికుంట, జనవరి02 (ప్రజాజ్యోతి ):** డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో హుజురాబాద్ పట్టణంలో జనవరి 4న తెలంగాణ రైజింగ్ 2047 విద్యా సదస్సు ఉంటుందని డీటీఫ్ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు సార్ల సంపత్, ప్రధాన కార్యదర్శి సిహెచ్ వేణు తెలిపారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పల్లల ఈశ్వర్ రెడ్డి ఉద్యోగ విరమణ సందర్భంగా జనవరి4న సిటీ సెంట్రల్ కన్వెన్షన్ హాల్ జిల్లా విద్యా సదస్సు నిర్వహిస్తున్నామని ఈ సదస్సులో తెలంగాణ రైజింగ్ - 2047 విద్యారంగంపై ఎన్ వేణుగోపాల్ సంపాదకులు వీక్షణం ప్రసంగం, తెలంగాణ ఉద్యమ నాయకులు ప్రొఫెసర్ ఎం కోదండరాం హాజరవుతున్నారని తెలిపారు. ఉద్యోగులకు సంబంధించిన మెడికల్ రియంబర్స్మెంట్, జిపిఎఫ్ బిల్లులు, డి ఏ లు, సరెండర్ బిల్లులు పెండింగ్లో ఉన్నాయని వాటిని వెంటనే విడుదల చేయాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 2026 నూతన సంవత్సర సంక్రాంతి కానుకగా ఉద్యోగులకు పిఆర్సి అమలు చేయాలని కోరినారు. పల్లల ఈశ్వర్ రెడ్డి ఉద్యోగ విరమణ అభినందన సమ్మేళన కార్యక్రమం నిర్వహిస్తున్నామని అన్నారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సమ్మిరెడ్డి, జయప్రకాష్, సురేష్, రాధికా రాణి, , ఉమాదేవి, వీరస్వామి, లక్ష్మణ చారి, సుంకరి యాదయ్య తదితరులు పాల్గొన్నారు..



# ప్రయాణంలో సీట్ బెల్ట్ తప్పని సరి

**మోటార్ వెకిల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు**



**జమ్మికుంట, జనవరి02 ( ప్రజాజ్యోతి ):**
హుజురాబాద్ పరకాల రోడ్డు క్రాస్ వద్ద జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు సందరరేగా వాహనదారులకు మోటార్ వెకిల్ ఇన్స్పెక్టర్ కంచి వేణు సీటు బెల్టు పై అవగాహన కల్పించారు.. ప్రమాదాల్లో సీటు బెల్టు ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. వెనుక సీటులో కూర్చున్న సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. క్యాబ్స్, టాక్సీల వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని కోరారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే సీటు బెల్ట్ అలవాటు చేయాలని తెలిపారు. అలారాలు, నిబంధనలు మన భద్రత కోసమే, వాటిని విస్మరించకూడదని, సీట్ బెల్ట్ అనేది చిన్నదిగా కనిపించినా, మీ ప్రాణాలను కాపాడే ఒక ముఖ్యమైన భద్రతా సాధనం అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు వాహనం నుండి బయటకు విసిరివేయబడకుండా నివారిస్తుందని సీటు బెల్ట్ ధరించినవారు సీట్ బెల్ట్ లేని వారి కంటే 45-60% సురక్షితంగా ఉంటారని గణాంకాలు చెబుతున్నాయని గుర్తు చేశారు.సీటు బెల్ట్ సీటులో పట్టి ఉంచుతుంది, ఇది వాహనం అకస్మాత్తుగా ఆగినా, పక్కకు తగిలినా, లేదా బోల్తా పడినా ప్రాణాలను కాపాడుతుందని అన్నారు. ఎయిర్‌బ్యాగ్‌లు ద్వితీయ రక్షణ వ్యవస్థ, సీట్ బెల్ట్ అనేది ప్రాథమిక రక్షణ వ్యవస్థ, రెండూ కలిసి పూర్తి భద్రతను అందిస్తాయి. చిన్న దూరం ప్రయాణించినా, ముందు సీటులో కూర్చున్నా, వెనుక సీటులో కూర్చున్నా సీట్ బెల్ట్ తప్పనిసరి అని, వెనుక సీటులో కూర్చున్నవారు కూడా ప్రమాదాల్లో మరణించే అవకాశం ఉందని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ సిబ్బంది కానిస్టేబుల్ నాగరాజు, హెూంగార్డ్ బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులకు సైకిళ్ల పంపిణీ



**కోనరావుపేటబీ జనవరి.02(ప్రజా జ్యోతి):**
కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ మోడీ గిఫ్ట్ గా పదవ తరగతి విద్యార్థులకు అందజేసిన సైకిల్లను బిజెపి నాయకులు పంపిణీ చేశారు. కోనరావుపేట మండలం సుద్దాల ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు శుక్రవారం సైకిల్ల ను పంపిణీ చేశారు. ఈ సందరరేగా బిజెపి మండల అధ్యక్షుడు మిర్యాల్కర్ బాలాజీ మాట్లాడుతూ.... బిజెపితోనే గ్రామాలకు అభివృద్ధి చెందుతుందని అన్నారు. విద్య వైద్య రంగాల అభివృద్ధికి బిజెపి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులకు కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి ఎంపీ బండి సంజయ్ పరీక్ష ఫీజు మొత్తం చెల్లించారని గుర్తు చేశారు. విద్యార్థులు చదువుకునేందుకు ఇబ్బందులు పడవద్దని అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు బిజెపి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగానే విద్యార్థులకు సైకిల్లు అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మురళి నాయక్,బిజెపి జిల్లా కార్యదర్శి గోపాడి సురేందర్రావు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రామచంద్రం, సర్పంచులు కుంటెల్లి నాగరాజు, జిన్నా అనూష,అనిల్ కుమార్ మాజీ జడ్పిటిసి పల్లం అన్నపూర? మాజీ సర్పంచ్ తిరుపతి గౌడ్ వార్డు సభ్యులు ఎర్రవెల్లి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉన్నత అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

**బందెల రాజశేఖర్**

**పెద్ద పల్లి జిల్లా ప్రతినిధి ( ప్రజాజ్యోతి) జనవరి 2:**
నూతన సంవత్సరం పురస్కరించుకొని శుక్రవారం పెద్దపెల్లి జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని జిల్లా ఉన్నత అధికారులకు వేరువేరుగా కలిసి తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బందెల రాజశేఖర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష ను కలిసి బొకే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది . అనంతరం జిల్లా అదనపు



కలెక్టర్ రెవెన్యూ విభాగం కలెక్టర్ దాసరి వేణు, డిసిపి రామ్ రెడ్డి లను కలిసి బొకేలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎస్సీ ఎస్టీ వర్కింగ్ జర్నలిస్టు నాయకులు బందెల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ కు దరఖాస్తులు ఆహ్వానం

**- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-జనవరి 21, 2026 గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలి**

**-ఫిబ్రవరి 22, 2026న ప్రవేశ పరీక్ష నిర్వహణ**

**-గురుకులాల ఉమ్మడి ప్రవేశ పరీక్ష పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి -02:**
గురుకులాల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రన్స్ టెస్ట్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ,జనవరి 21, 2026 గడువు లోగా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఎస్సీ, ఎస్టీ , బీసీ, మైనారిటీ, జనరల్ గురుకుల బాలికల బాలుర పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి 6 నుంచి 9వ తరగతులలో ఖాళీ సీట్లలో ప్రవేశం



కొరకు (ఇంగ్లీష్ మీడియం) దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు.ఆసక్తి గలవారు జనవరి 21 ,2026 లోపు కుల సర్టిఫికెట్ ఆదాయ సర్టిఫికెట్, ఆధార్ కార్డు బర్త్ సర్టిఫికెట్ ఫోటోతో దరఖాస్తు చేసుకోవాలని, ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి22నఉంటుందని,వివరాలకు ను కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పట్టణ ఓటర్ జాబితా పై అభ్యంతరాలను తెలియజేయాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-124 వార్డులలో 2 లక్షల 58 వేల 59 ఓటర్లతో డ్రాఫ్ట్ జాబితా సిద్ధం**

**-జనవరి 10న తుది ఓటర్ జాబితా ప్రచురణ**

**-పట్టణాలలో ఓటర్ జాబితా పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి-02:**
పట్టణ డ్రాఫ్ట్ ఓటర్ జాబితా పై అభ్యంతరాలు ఉంటే వెంటనే సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో తెలియజేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెద్దపల్లి జిల్లాలో ఉన్న 3 మున్సిపాలిటీలు (పెద్దపల్లి మంథని, సుల్తానాబాద్) 1 మున్సిపల్ కార్పొరేషన్ (రామగుండం) కలిపి మొత్తం 124 వార్డులలో 2 లక్షల 58 వేల 59 ఓటర్లతో డ్రాఫ్ట్ ఓటర్ జాబితా సిద్ధం చేశామని అన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు సరైన వార్డులో ఉందా లేదా చెక్ చేసుకోవాలని లేని పక్షంలో వెంటనే సంబంధిత మున్సిపల్ కార్యాలయంలో తమ



ఫిర్యాదు నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జనవరి 10న పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఓటర్ జాబితా ప్రచురించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఓటర్ జాబితా తయారీపై జనవరి 5న మున్సిపల్ కార్యాలయాల్లో, జనవరి 6న కలెక్టరేట్ లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహించడం జరుగుతుందని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# తహసీల్దార్, రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ క్యాలెండర్-డైరీల ఆవిష్కరణ



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి 2:**
తెలంగాణ తహసీల్దార్ సంఘం (టీజీటీఏ) తెలంగాణ రెవెన్యూ సేవల సంఘం (టీజీఆర్ఎస్ఏ) ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్లు, డైరీలను జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) డి. వేణు, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) జే. అరుణశ్రీ సమక్షంలో జరిగింది.ఈ సందరరేగా టీజీటీఏ జిల్లా అధ్యక్షులు డి. శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బండి ప్రకాశ్, అసోసియేట్ అధ్యక్షులు పి. సంపత్ కుమార్, ఉపాధ్యక్షులు దత్తు ప్రసాద్, రమేష్, కోశాధికారి ఆర్. పద్మావతి, తహసీల్దార్లు పాల్గొన్నారు. అలాగే టీజీఆర్ఎస్ఏ జిల్లా అధ్యక్షులు డా. రాపెల్లి రాముడు, ప్రధాన కార్యదర్శి సి.హెచ్. అనిల్ కుమార్, మహిళా అధ్యక్షురాలు బి. లక్ష్మి, కోశాధికారి నుగూరి విజయ్‌తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులు, పెద్ద సంఖ్యలో రెవెన్యూ ఉద్యోగులు హాజరయ్యారు.ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రెవెన్యూ వ్యవస్థ ప్రజలకు అత్యంత కీలకమైన సేవలు అందిస్తోందని పేర్కొన్నారు. సంఘాలు రూపొందించిన క్యాలెండర్లు, డైరీలు ఉద్యోగులకు మార్గదర్శకంగా, పనితీరు మెరుగుదలకు దోహదపడతాయని అభిప్రాయపడ్డారు.

# జనవరి 7న ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

**జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.శ్రీధర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జనవరి -02:** జనవరి 7న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న పీడియాట్రిక్, ఆప్తామాలజిస్ట్, రేడియాలజీ, సివిల్ అసిస్టెంట్ సర్జన్ (ఎంబిబిఎస్), జనరల్ మెడిసిన్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జనవరి 7న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు 52,351 రూపాయల వేతనం ఉంటుందని , ఇతర వివరాలకు 8499061999,9492457809 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పీఎం విశ్వకర్మ లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం




**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, (ప్రజా జ్యోతి), జనవరి 2:** సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల అభివృద్ధి కార్యాలయం (ఎంఎస్ఎంఈ-డీఎఫ్ఓ) ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం లబ్ధిదారుల కోసం ఒకరోజు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంప్రదాయ వృత్తిదారులు, కళాకారుల సామర్థ్యాన్ని పెంపొందించి వారి ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడేపల్లి రాంచందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పీఎం విశ్వకర్మ పథకం ద్వారా సంప్రదాయ వృత్తులకు గౌరవం, గుర్తింపుతో పాటు ఆర్థిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. లబ్ధిదారులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎస్ఎంఈ-డీఎఫ్ఓ అసిస్టెంట్ డైరెక్టర్ దాసరథ్, లీడ్ జిల్లా బ్యాంక్ మేనేజర్ వెంకటేష్, జిల్లా బీసీ అభివృద్ధి అధికారి రంగా రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కాళిందిని, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి రవీందర్, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ కీర్తి కాంత్ పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమంలో ఉత్పత్తి రూపకల్పన, ఉత్పత్తి లేబులింగ్, మార్కెటింగ్ అవకాశాలు, అమ్మకాల వ్యూహాలు, డిజిటల్ లావాదేవీల కోసం క్యూఆర్ కోడ్ సృష్టి వంటి అంశాలపై లబ్ధిదారులకు ప్రాయోగిక అవగాహన కల్పించారు. దీని ద్వారా తమ ఉత్పత్తులకు మెరుగైన మార్కెట్ ప్రాప్యత సాధించి ఆదాయ వృద్ధి పొందేలా మార్గనిర్దేశం చేశారు.



# విద్యతో పాటు క్రీడల్లో రాణిస్తే గొప్ప ఉద్యోగ అవకాశాలు



**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 2 (ప్రజా జ్యోతి):** విద్యతో పాటు కెరీడాల్లో రాణిస్తే విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు ఉంటాయని మండల విద్యాధికారి సిరిమల మహేష్ అన్నారు. కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో గల వేదవాస పాఠశాలలో నీ విద్యార్థులు వివిధ క్రీడల్లో రాణించారు వారిని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డిలతో పాటు పలువురు విద్యార్థులను అభినందించారు. అనంతరం నూతనంగా ఎంపికైన సర్పంచ్ బంగారు రమేష్ వార్డు సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సొన్నాయి టెకం శివరామకృష. పాఠశాల కరస్పాండెంట్ జూపాక ఉమా సాగర్ ససర్పంచ్ మాదాసి సతీష్ ప్రిన్సిపాల్ కోట సదయ్య. డైరెక్టర్ గుర్రం దివాకర్ ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

# ఇ దులాపూర్ గ్రామపంచాయతీ భవననిర్మాణానికి ముగ్గులు



**కాల్వ శ్రీరాంపూర్ జనవరి 2 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని ఈద్లాపూర్ గ్రామంలో 20 లక్షల తో నూతన గ్రామపంచాయతీ నిర్మాణానికి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ఆదేశాలతోశుక్రవారం రోజున ముగ్గుల పోశారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వే న సదయ్య. యూత్ అధ్యక్షుడు సోన్నాయి టెంకం శివరామకృష?.వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. సర్పంచ్ మామిడి లత. మాజీ సర్పంచ్ లు అల్లం రాజయ్య. మాదాసి సతీష్. మాజీ ఉపసర్పంచ్ గొర్ల దేవేందర్. తదితరులు పాల్గొన్నారు.

# పెళ్లికావడం లేదని మనస్తాపం తో యువకుడి ఆత్మహత్య



**జమ్మికుంట, జనవరి02(ప్రజాజ్యోతి ):** పెళ్లి కావడం లేదని యువకుడు విషం తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఇల్లందకుంట మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై క్రాంతి కుమార్ ప్రకారం.. భోగంపాడు కి చెందిన రత్న నేతాజీ (24) యువకుడు పెళ్లి కావడం లేదనే బాధతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో డిసెంబర్ 30న విషంతాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. గమనించిన తల్లిదండ్రులు హుజురాబాద్ ప్రభుత్వ హాస్పిటల్ కి తరలించారు. మెరుగైన వైద్యం కోసం వరంగల్ యం జి యం లో చికిత్స పొందుతూ శుక్రవారం ఉదయం నేతాజీ మృతి చెందాడని మృతిని తండ్రి సంపత్ పిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# డ్రైవింగ్ లో సీట్ బెల్ట్ తప్పని సరి

**జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్**

**రోడ్డు మాసోత్సవాల సందర్భంగా వాహనాల తనిఖీ**



**రాజన్న సిరిసిల్ల ప్రజాప్రతినిధి జనవరి 2 (ప్రజాజ్యోతి ):** డ్రైవింగ్ లో సీట్ బెల్ట్ తప్పని సరిగా పెట్టుకోవాలని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా రవాణా శాఖ సిబ్బంది శుక్రవారం వేములవాడ కమాన్ వద్ద కార్లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ మాట్లాడుతూ.. ట్రాఫిక్, రోడ్డు భద్రతా నియమాలు ప్రతి ఒక్కరూ పాటించాలని కార్ల వాహనదారులు సీటు బెల్ట్ పెట్టుకోవాలని, మద్యం తాగి నడపవద్దని, రాంగ్ రూట్ లో వెళ్లకూడదని, మొబైల్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని సూచించారు. స్పీడ్ కంట్రోల్ లో ఉండాలని, వాహనం రివర్స్ లో వెళ్లేప్పుడు తప్పనిసరిగా వాహనం కింద, వెనుక గమనించాలని పేర్కొన్నారు. సీటు బెల్టు పెట్టుకుని వాహనాన్ని నడిపిన వారికి స్వీట్లు పంపిణీ చేశారు. సీటు బెల్ట్ ధరించకుండా వాహనాలను నడిపిన వారికి దాని ప్రాముఖ్యత గురించి తెలిపారు. వాహనాలకు వాహన భద్రతా స్టిక్కర్లు అతికించారు. సీట్ బెల్ట్ పెట్టుకొని వాహనం నడుపుతామని వాహన దారులతో రోడ్డు భద్రతా మాసోత్సవాల ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో వేములవాడ ట్రాఫిక్ ఎస్ఐ రాజు, మోటారు వాహనాల తనిఖీ అధికారి వంశీధర్, మోటార్ వాహనాల సహాయక తనిఖీ అధికారి రజిని, పృథ్వీరాజ్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

# హంపి పీఠాధిపతి ఆశీస్సులు తీసుకున్న సర్పంచ్ కొండ రమేష్ గౌడ్

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జనవరి 2 (ప్రజాజ్యోతి ):** ఎల్లారెడ్డి పేట మండలం రాచర్ల గొల్లపల్లి సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ హంపి పీఠాధిపతి విరూపాక్ష విద్యారణ్య భారతి స్వామి ని శుక్రవారం కరీంనగర్ లో కలిసి ఆశీస్సులు తీసుకున్నారు.



# అంగన్వాడీ కేంద్రం లో విద్యార్థుల కు యూనిఫామ్ బాలామృతం పంపిణి చేసిన సర్పంచ్ ఆంజనేయులు

**తిమ్మాపూర్ జనవరి 2( ప్రజాజ్యోతి ):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణికుంట గ్రామంలో శుక్రవారం అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు బాలామృతం,కోడిగుడ్లు, యూనిఫామ్,పంపిణీ చేసిన రేణికుంట సర్పంచ్ ఎలుక ఆంజనేయులు,ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో జరిగే రోజువారీ కార్యక్రమాల పట్ల ప్రజలకు పూర్తిగా అవగాహన కల్పించాలని, శిశు పోషణ సంరక్షణ, బాలింతలకు పౌష్టికాహారం అందించడం ద్వారా పేద వర్గాల ప్రజలకు ఆరోగ్యపరంగా, ఆర్థిక పరంగా ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు గ్రామంలో ఉండే అంగన్వాడీ కేంద్రాలలో 4 సంవత్సరాలలోపు పిల్లలు ప్రాథమిక విద్యకు అనుకూలమైన అవగాహన కల్పిస్తారని, పిల్లలకు పౌష్టికాహారం అందించాలని అంగన్వాడీ టీచర్లకు, సహాయకులకు సూచించారు .ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ల్యాగల దేవేందర్ రెడ్డి,వార్డుసభ్యులు బొయిని శంకరయ్య, బావాండ్ల ప్రవీణ్ పోతుగంటి అనిల్,బొయిని లావణ్య సతీష్, జి.పి.వో అనిల్ అంగన్వాడీ టీచర్స్ నల్లాల రజిత,ల్యాగల స్వరూప,ఆశాకార్యకర్త కర్ర అరుణ,ఆయా బాలవ్వ తదితరులు పాల్గొన్నారు.



# శాతవాహన ఆర్ట్స్, న్యాయ కళాశాలల వైస్ ప్రిన్సిపల్ గా డా. అబ్రార్ బాఖీ

**కరీంనగర్ టౌన్, జనవరి 2( ప్రజా జ్యోతి):** శాతవాహన విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల, న్యాయ కళాశాల వైస్ ప్రిన్సిపల్ గా డా. మహమ్మద్ అబ్రారుల్ బాఖీ ని నియమిస్తూ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు ఉమేష్ కుమార్ చేతుల మీదుగా ఉత్తర్వులు రిజిస్ట్రార్ జాస్తి రవికుమార్, ఓ ఎస్ డి టు వి సి డా. డి హరికాంత్ సమక్షంలో అందుకున్నారు. ఉర్దూ విభాగాధిపతిగా, సహా ఆచార్యులుగా విధులు నిర్వహిస్తున్నారు. 2008 లో సహాయ ఆచార్యులుగా నియామకమై తెలంగాణ రాష్ట్ర ఉత్తమ అధ్యాపక అవార్డు 2023 లో అందుకున్నారు. ఉర్దూ అకాడమీ నుండి ఉత్తమ బహుమతులు తన పరిశోధక పుస్తకాలకు అందుకున్నారు. ప్రస్తుతం విశ్వవిద్యాలయ అధునపు పరీక్షల నియంత్రణ అధికారిగా కూడ కొనసాగుతున్నారు.



# పల్లె వాతావరణాన్ని తలపించే పండుగ సంక్రాంతి

## అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి -అల్ఫోర్స్ లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



**కరీంనగర్ టౌన్, జనవరి 2( ప్రజాజ్యోతి):** సంక్రాంతి పండుగ అత్యంత ప్రాముఖ్యమైన పండుగ అని ఆంధ్రప్రదేశ్ – తెలంగాణ – తమిళనాడులో చాలా వైభవంగా జరుపుకుంటారని లోగిళ్ళను కొత్త అల్లుళ్లతో, బంధుమిత్రులతో, కళకళలాడుతాయని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారంస్థానిక వావిలాలపల్లి లోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో పండుగ వాతావరణం తలపించే విధంగా ఏర్పాటు చేసినటువంటి ముందస్తు సంక్రాంతి సంబరాలు మహోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరై వారు మాట్లాడారు. ప్రారంభానికి ముందు వారు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన శ్రీ మహా విష్ణుమూర్తికి పూజ కార్యక్రమాన్ని నిర్వహించి వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగకు ప్రత్యేకత ఉన్నదని, శ్రీమహావిష్ణువు అత్యంత ప్రీతికరమైన పండుగ అని మరియు ఈ పండుగ ద్వారా పల్లె వాతావరణం ఉట్టిపడేలా కనబడుతుందని చెప్పారు.ఈ పండుగ సందర్భంగా ఆకర్షణీయమైన ముగ్గులు, ముగ్గుల మధ్య గొబ్బెమ్మలు, హరిదాసు కీర్తనలు, బసవన్న విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సంక్రాంతి పండుగను మూడు రోజులపాటు భోగి, మకర సంక్రాంతి కనుమతో నిర్వహించుకుంటానని, కొత్త ధాన్యాలతో వంటలు చేస్తారని చెడుపై మంచి గెలుపుకు ఈ పండుగ ప్రతికని గుర్తు చేశారు గంగిరెద్దుల తో విన్యాసాలు చేయించడం, పాటలు పాడించడం ఈ పండగ ప్రత్యేకత అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులందరం పల్లెలకు వెళ్లి సంక్రాంతి శుభాకాంక్షలు తెలపడంతో పాటు చాలా వృక్షాయంగా నిర్వహించుకుంటానని చెప్పారు. ఈ పండుగ ప్రకృతికి, పంటలకు, కుటుంబ సంబంధాలకు, సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనమని వారు చెప్పారు. ఈ క్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన పలు సంస్కృతిక కార్యక్రమాలను ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పలు నమూనాలు సంక్రాంతి వైభవాన్ని తెలియపరిచాయి. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పలు సంప్రదాయ దుస్తులలో విచ్చేసి పండగ వైభవాన్ని చాటి చెప్పారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు



# ఎస్ఐ ని మర్యాద పూర్వకంగా కలిసిన నాయకులు

**చిగురుమామిడి, (ప్రజా జ్యోతి )జనవరి 2:** చిగురుమామిడి మండల నూతన ఎస్ఐగా బాధ్యతలు స్వీకరించిన దూలం ప ృద్వీదర్ గౌడ్ ను కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బోయిని వంశీకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లి తిరుపతి , ఎడెల్లి బాబు, మేకల సురేష్ బోయిని చేతన్,బండారి రాహుల్ ,బోయిని భాను లు శుక్రవారం రోజున మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ మేరకు మండలంలో శాంతి భద్రతలు పరిరక్షించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.రోడ్డు ప్రమాదలపై, మత్తు పదార్థాల వల్లే వచ్చే నష్టాలపై మండల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

# నెలచూపు చూస్తున్న ఆటోమెటిక్ సి సి కెమెరా

**వేములవాడ, జనవరి 2: ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణం లోని తెలంగాణ చౌక్ లో ఏర్పాటు చేసిన ఆటోమెటిక్ సి సి కెమెరా నెలచూపులు చూస్తోంది. నిబంధనలు కు విరుద్ధంగా డ్రైవింగ్ చేసే వాహనదారులు కు చలను విధించేందుకు ఏర్పాటు చేసిన ఈ ఆటోమెటిక్ కెమెరా కొద్దిరోజులలోనే నెలవైపు కూ చుస్తుండమతో పోలీసులు ఆశించిన ఫలితం నెరవేరడం లేదు. వెంటనే దానిని సరి చేసి వాహనం నడుపుతూన్నవారు సరిగ్గా నింబంధనలు పాటిస్తున్నది లేనిది తెలుస్తుంది. ఇప్పటికి అయినా అధికారులు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.



# అంగన్వాడి కేంద్రం పనులు ప్రారంభం

## సర్పంచ్ బంగారు రమేష్.



**కాల్వ శ్రీరాంపూర్. జనవరి 2 (ప్రజా జ్యోతి):** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో నూతనంగా నిర్మించబోయే అంగన్వాడి కేంద్రం భవన నిర్మాణ పనులను. సర్పంచ్ బంగారు రమేష్ శుక్రవారం రోజున ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పాలక వర్గం తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఎస్ విద్యార్థులకి బంగారు పతకాలు

**కోరుట్ల,జనవరి 02 ప్రజాజ్యోతి:** ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన పదకొండవ ఎంఎస్ఎఫ్ఎస్ ఉమ్మడి రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలలో కోరుట్ల ఎస్ఎఫ్ఎస్ పాఠశాల ఖో–ఖో జూనియర్ బాలుర విభాగం,ఖో–ఖో జూనియర్ బాలికల విభాగం,ఖో–ఖో సీనియర్ బాలుర విభాగాలలో పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ స్థానంలో నిలిచి బంగారు పతకాలు కైవసం చేసుకొని అందరినీ ఆశ్చర్య చకితుల్ని చేశారు.ఇతర క్రీడ,సాంస్కృతిక పోటీలలో 50 మంది విద్యార్థులు పాల్గొనగా 44 మంది విద్యార్థులు పతకాలు సాధించడం విశేషం.విజయం సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాదర్ ఆల్బర్ట్,అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ గుణశేఖర్,పి.ఈ.టి లు మారుతి మరియు అస్రార్ ఖాన్ ల తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు అభినందించారు.



# కోరుట్ల కోట బురుజుల ఖాళీ స్థలాల రిజిస్ట్రేషన్ నిలిపివేయాలి

**కోరుట్ల, జనవరి 2 ప్రజాజ్యోతి:** కోరుట్ల పట్టణంలోని చారిత్రక కోట బురుజులు, వాటి చుట్టూ ఉన్న కందకాలు మరియు ఖాళీ స్థలాలను వ్యక్తిగత పేర్లపై రిజిస్ట్రేషన్ చేయవద్దని కోరుతూ కోరుట్ల కోట బురుజుల పరిరక్షణ కమిటీ సబ్ రిజిస్ట్రార్ డి. అశోక్‌కు వినతిపత్రం సమర్పించింది. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ, సుమారు 1100 ఏళ్ల చరిత్ర కలిగిన ఈ కోట ప్రాంతం గ్రామకంఠం,ఆబాది భూమిగా నమోదై ఉందని, ఎలాంటి వ్యక్తిగత యాజమాన్యం లేదని తెలిపారు. ఈ ఖాళీ స్థలాన్ని ప్రజా ప్రయోజనాలకు ఉపయోగించి పార్క్, కూరగాయల మార్కెట్‌గా అభివ ృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్న విశ్వనాథం, మహమ్మద్ ముజాహిద్, చింతా భూమేశ్వర్, డా. పేట భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



# మైనారిటీ విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

**- నాంపల్లి ఎమ్మెల్యే మాజీద్ హుస్సేన్**

**కోరుట్ల, జనవరి 2 ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని కింగ్స్ గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఎంఐఎం పార్టీ ఆధ్వర్యంలో పదవ తరగతి ఉర్దూ మీడియం మైనారిటీ విద్యార్థులకు సాలార్ ఎ మిల్లత్ ఆల్ ఇన్ వన్ ఆల్ సబ్జెక్ట్స్ మోడల్ పేపర్ సిరీస్ స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాంపల్లి ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కీర్తిశేషులు సుల్తాన్ సలావుద్దీన్ ఓవైసీ ప్రారంభించిన ఈ స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమం గత 25 ఏళ్లుగా నిరంతరంగా కొనసాగుతూ లక్షలాది ఉర్దూ మీడియం విద్యార్థులకు ఉపయోగపడుతోందన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండి పుస్తకాలపై ద ృష్టి సారించి




మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సూచించారు. ఎంఐఎం పార్టీ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ మాట్లాడుతూ, హైదరాబాద్ కే పరిమితం కాకుండా యావత్ తెలంగాణ రాష్ట్రంలో మైనారిటీ విద్యార్థుల విద్యాభివ ృద్ధికి పార్టీ తరఫున సహాయ సహకారాలు అందిస్తున్నామని తెలిపారు. సాలార్ ఎ మిల్లత్ మోడల్ పేపర్ సిరీస్ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు, విద్యావేత్తలచే రూపొందించబడినదని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్, జగిత్యాల, కోరుట్ల, మెట్‌పల్లి ప్రాంతాలకు చెందిన ఎంఐఎం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులకు తీరని యూరియా కష్టాలు

**- పత్తాలేని అధికార పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రులు - మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి**

**నర్సంపేట జనవరి 2 (ప్రజా జ్యోతి):** నర్సంపేట యాసంగి పంటకు ఎంత యూరియా అవసరమో ఇప్పటివరకు అంచనా లేదు, సమీక్ష లేదని నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్దిసుదర్శన్‌రెడ్డి ఈసందర్భంగా,మాట్లాడుతూ..పొగ మంచులో తీవ్రచలిలో యూరియా కోసం రైతులు,మహిళలు క్యూ లైన్ లో ఉంటున్నారు,నర్సంపేట నియోజకవర్గంలో, వరంగల్ జిల్లాలో ఏ గ్రామంలో చూసిన ఇదే పరిస్థితి.స్వయంగా కలెక్టర్ గారే క్యూ లైన్ లను పరిశీలించవలసిన పరిస్థితి.రైతులు, ప్రతిపక్షాలు ప్రశ్నిస్తున్న పట్టించుకోని పాలకులు..పత్తాలేని అధికార పార్టీ, ఎమ్మెల్యేలు,జిల్లా మంత్రులు, నాయకులు.రెండు సంవత్సరాలుగా రైతులకు తీరని యూరియా కష్టాలు మొద్దు నిద్రలో అధికార కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. యాసంగి పంటకు ఎంత యూరియా అవసరమో ఇప్పటివరకు సమీక్ష లేదు, అంచనా లేదు.ఎమ్మెల్యేలు, మంత్రులు వ్యవసాయ అధికారులు జిల్లాలో ఒక్క సమీక్ష నిర్వహించలేదు ఇప్పటివరకు.కెసిఆర్ ప్రభుత్వంలో నర్సంపేట నియోజకవర్గంలో, జిల్లాలో ప్రతి సీజన్ కుసాగు అంచనాల పైన వ్యవసాయ అధికారులతో సమీక్షలు నిర్వహించి రైతులకు సరిపడా యూరియా నిల్వలను అందుబాటులో ఉంచేదివ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు యూరియా ఉందని చెబుతారు ,కానీ గ్రామాలలో మాత్రం రైతులకు యూరియా సరిపడా ఇవ్వరు ఈ ప్రభుత్వానికి యాసంగి సాగు పైన అంచనా లేదు, రైతులకు యూరియా సకాలంలో అందించే ఉద్దేశం లేదు.యాప్ పేరుతో కాలయాపన చేసినా ప్రభుత్వం, సరైన సమయానికి యూరియా అందక రైతులు పంట దిగుబడి కోల్పోయే ప్రమాదం ఉంది,



ఇప్పటికే వానాకాలంలో యూరియా దొరకక రైతులు తీవ్రంగా నష్టపోయారు యూరియా పంపిణీలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం. రైతులను ,మహిళలను వ ృద్ధులను ,చిన్నపిల్లలతో సహా కుటుంబాలను మొత్తం రోడ్డుమీద క్యూలైన్లో నిలబెడుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం.యాసంగి పంట కాలం ప్రారంభంలోనే రైతుల పరిస్థితి ఈ విధంగా ఉంటే భవిష్యత్తులో పంటకు కావలసిన యూరియా అందుతుందా లేదా అనే ఆందోళన రైతుల్లో ఉందిమొన్నటి ఎన్నికలలో ఓట్లు వేయించుకున్న కాంగ్రెస్ నాయకులు ఈరోజు రైతులు యూరియా కోసం కష్టాలు పడుతుంటే మోఖం చాటేశారు..కొనుగోలు కేంద్రాల వద్ద కాంటాల వద్ద, కమిషన్ల కోసం ముందున్న కాంగ్రెస్ నాయకులు ఈరోజు యూరియా పంపిణీలో ఎందుకు లేరు యూరియా పంపిణీలో వ్యవసాయ అధికారులకు, ఎమ్మెల్యేలకు, మంత్రులకు, ముఖ్యమంత్రి కి సమన్వయం లేదు, సరైన ప్రణాళిక లేదు..వారి అసమర్ధత అనలోచిత విధానాలతోనే రైతులకు ఈ దుస్థితి ఏర్పడింది.గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతులకు అన్ని కష్టాలే.రైతు భరోసా సరైన సమయంలో ఇవ్వలేదు, రైతులకు బోనస్ ఎగవేసినారు, కొనుగోలులో కాంగ్రెస్ నాయకులే స్వయంగాఅక్రమాలు చేస్తున్నారుఈరోజు యూరియాకూడాఅందించలేకున్నారు.కాంట్రాక్టులు, కమిషన్ల కోసం తిరుగుతూ రైతులకు, నియోజకవర్గ ప్రజలకు దూరంగా ఉంటున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, మంత్రులు ఇప్పటికైనా రైతుల గురించి ఆలోచించండి.

# గుమ్మలాపూర్ ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు ప్రమాదం

**- వృద్ధుడు అక్కడికక్కడే మృతి**





**కోరుట్ల, జనవరి 2 ప్రజాజ్యోతి:** కోరుట్ల మండలంలోని గుమ్మలాపూర్ ఎక్స్ రోడ్ వద్ద జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో వ ృద్ధుడుప్రాణాలుకోల్పోయాడు. దమ్మన్నపేట గ్రామానికి చెందిన బుగ్గారపు వెంకట రాజం (77), మున్నూరు కాపు కులానికి చెందిన వ్యక్తి. దమ్మన్నపేట నుండి టీవీఎస్ ఎక్సెల్ బైక్ పై కోరుట్లకు వచ్చి బ్యాంకు పనులు పూర్తి చేసుకుని 4.30 గంటల సమయంలో తిరిగి గ్రామానికి వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. గుమ్మలాపూర్ ఎక్స్ రోడ్ వద్ద ఎదురుగా వచ్చిన టాటా జెస్ట్ వాహనం, అతివేగంగా మరియు అజాగ్రత్తగా నడిపిన కారణంగా వెంకట రాజం నడుపుతున్న బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వెంకట రాజంకు తీవ్ర గాయాలు తగలడంతో అక్కడికక్కడే మ ృతి చెందాడు. ఈ ఘటనపై మ ృతుడి భార్య బుగ్గారపు రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. ప్రమాదానికి కారణమైన వాహనం నడిపిన వ్యక్తి అంతదుపుల రాజేశం, భూపతిపూర్ గ్రామం, రాయికల్ మండలం వాసిగా పోలీసులు గుర్తించారు. ప్రమాద ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు కోరుట్ల ఎస్సై చిరంజీవి తెలిపారు.

# విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించాలి

**- హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**హసన్‌పర్తి,జనవరి 2(ప్రజాజ్యోతి):** విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఉపాధ్యాయులు క ృషి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సూచించారు. శుక్రవారం హసన్‌పర్తి మండలం జయగిరి రోడ్డులోని మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని పలు తరగతి గదులను సందర్శించి విద్యార్థినులతో మాట్లాడారు. పదో తరగతి విద్యార్థినులను విజ్ఞాన శాస్త్ర పాఠ్యాంశాలకు సంబంధించిన అంశాలను పలకపై రాయించి పరిశీలించారు. పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి అవగాహనను తెలుసుకున్నారు. తరగతుల నిర్వహణ, చదువుల్లో విద్యార్థినుల ప్రగతి, బోధన విధానాలపై ఉపాధ్యాయినులతో జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంద శాతం ఫలితాలు సాధించే దిశగా ఉపాధ్యాయులు నిరంతరం శ్రమించాలని అన్నారు. విద్యార్థినులకు సులభంగా అర్థమయ్యే విధంగా పాఠ్యాంశాల బోధన సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తహసీల్దార్ కిరణ్ కుమార్, గురుకుల పాఠశాల సమన్వయ అధికారి రాజ్ కుమార్, పాల్గొన్నారు.

# ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన జిమ్మిలాల్ నాయక్

**వెంకటాపురం,జనవరి 2 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా,వెంకటాపురం మండలపరిషత్ అభివ ృద్ధి అధికారిగా గూగులోత్ జిమ్మీ లాల్ నాయక్ శుక్రవారం అధికారికంగా పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో వెంకటాపురం ఎంపీడీవోగా విధులు నిర్వహించిన జి రాజేంద్రప్రసాద్ డిసెంబర్ 17న జరిగినటువంటి పంచాయతీ ఎన్నికల కౌంటింగ్ రోజు విధినిర్వహణలో ఉండగానే గుండెపోటుతో మ ృతి చెందారు. అప్పటినుండి ఏటూర్ నాగారం ఎంపీడీవో శ్రీనివాస్ వెంకటాపురం ఇన్చార్జ్ ఎంపీడీవోగా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం వెంకటాపురం మండల పంచాయతీ అధికారిగా విధులు నిర్వహిస్తున్న జిమ్మిలాల్ నాయక్ ను పూర్తిస్థాయి మండల పరిషత్ అభివ ృద్ధి అధికారిగా నియమిస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన బాధ్యతలు చేపట్టారు.